
# ముసునూరి నాయకులు.. విమోచనోద్యమ కర్తలు




### కాకతీయ అనంతర యుగం

- 1323 కాకతీయ సామ్రాజ్య పతనానంతరం తుగ్లక్ సైన్యాలు కొద్ది కాలంలోనే ఆంధ్రదేశాన్నంతటిని ఆక్రమించాయి. కాకతీయ రాజ్య శిథిలాల నుంచి నాలుగు స్వతంత్ర రాజ్యాలు ఆవిర్భవించాయి. కంపిలి. వెలమ, రెడ్డి, నాయక రాజ్యాలుగా విడిపోవడంతో కాకతీయుల నాటి ఐక్యత కొరవడి జాతీయత విచ్ఛిన్నమైంది. ఆధిపత్యం కోసం ఒకరితో ఒకరు పోట్లాడుకొంటూ బహమనీ రాజ్య స్థాపనకు కారకులయ్యారు.
- మహమ్మదీయులు దక్షిణాపథంపై దండెత్తేనాటికి దక్షిణా పథం 4 ప్రధాన రాజవంశాల ఏలుబడిలో ఉండేది. అవి

యాదవులు – దేవగిరి
కాకతీయులు – ఓరుగల్లు
హొయసాలులు – కర్ణాటక
పాండ్యులు – మదురై

- దక్షిణ పథంపై మొదటి మహమ్మదీయ దండయాత్ర ఎ.డి. 1295లో యాదవుల రాజధాని దేవగిరిపై జరిగింది.
- ఆంధ్రదేశం (నేటి ఆంధ్ర, తెలంగాణ)పై మహమ్మదీయులు 1303 నుంచి 1323 వరకు వరుసగా 5 దండయాత్రలు చేశారు.

**మొదటి దండయాత్ర 1303**
- ఆంధ్రదేశంపై మొదటి మహమ్మదీయ దండయాత్ర అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో మాలిక్ ఫక్రుద్దీన్ జునా నాయకత్వంలో జరిగింది.
- కాకతీయ ప్రతాపరుద్రుడు ఈ దండయాత్రను తిప్పికొట్టాడు.

**రెండో దండయాత్ర-1309**
- అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో మాలిక్ కపూర్ నాయకత్వంలో రెండోసారి దండయాత్ర జరిగింది. ఇందులో ప్రతాపరుద్రుడు ఓడిపోయి, సంధి చేసుకొని కప్పం చెల్లించడానికి అంగీకరించాడు.

**మూడో దండయాత్ర-1926**
- ముబారక్ ఖిల్జీ కాలంలో ఖుస్రూల్‌ఖాన్ నాయకత్వంలో జరిగింది.

**నాలుగో దండయాత్ర -1922**
- ఘియాస్‌ఉద్దీన్ కాలంలో జునాఖాన్ (మహమ్మద్ బీన్ తుగ్లక్) నాయకత్వంలో జరిగింది. మొదటి సారి జునాఖాన్ వరంగల్ పై దాడి చేశారు.

**ఐదో దండయాత్ర 1923**
- వరంగల్‌పై చివరి మహమ్మదీయ దండయాత్ర ఇది. ఈ దండయాత్రతో కాకతీయ రాజ్యం పతనమైంది. వరంగల్ సుల్తాన్‌పూర్‌గా మార్చారు. ప్రతాపరుద్రుడు నర్మదా నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.
- కాకతీయ రాజ్యం ఢిల్లీ సుల్తానత్‌లో విలీనమైంది.
- మహమ్మద్ బీన్ తుగ్లక్ ఆంధ్రదేశాన్ని దేవగిరి వజీరైన మాలిక్ బుర్హనుద్దీన్ ఆధీనంలో ఉంచి అతనికి సాయంగా వరంగల్‌లో మాలిక్ మక్బూల్ అనే అధికారిని నియమించాడు.
- ముస్లింల పాలనలో ఆంధ్రదేశంలో నెలకొన్న ఆరాచక పరిస్థితుల గురించి వర్ణించినది
- విలాస తామ్ర శాసనం – ప్రోలయ నాయకుడు
- మదురవిజయం – గంగాదేవి
- ఈ పరిస్థితుల్లోనే ఆంధ్రదేశంలో ముస్లిం పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాలు ప్రారంభమయ్యాయి.
- ఆంధ్రదేశంలో మొదటిసారి తురుష్కుల పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమం నడిపినది ముసునూరి నాయకులు.

**విమోచనోద్యమం**
- విమోచనోద్యమాన్ని ప్రారంభించినది ముసునూరి ప్రోలయనాయకుడు
- ఉద్యమ కార్యస్థానం – రేఖపల్లే (భద్రాచలం)

**ఉద్యమం లక్ష్యం**
- ముస్లిం పాలన నుంచి ఆంధ్రదేశానికి విముక్తి కల్పించడం
- హిందూ ధర్మ సంస్కృతి పునరుద్ధరణ పరిరక్షణ
- ఉద్యమంలో పాల్గొన్నవారు

ప్రోలయ వేమారెడ్డి
రేచర్ల సింగమనాయుడు
ముసునూరి కాపయనాయకుడు
వేంగీభూపాలుడు
మంచికొండ గణపతి నాయకుడు

- 1326లో ఢిల్లీ సింహాసనాన్ని అధిష్ఠించిన మహమ్మద్ బీన్ తుగ్లక్ పాలనలో అచరణ యోగ్యం కాని విధానాలతో కూడిన సంస్కరణలను ప్రవేశపెట్టడంతో సామ్రాజ్యంలో నలుదిక్కులా తిరుగుబాట్లు చెలరేగాయి.
- ఈ తిరుగుబాట్లలో మొదటగా సుల్తాన్ నిస్సహాయతను గుర్తించి మదుర వజీర్ సయ్యద్ జలాలుద్దీన్ స్వతంత్రం ప్రకటించుకున్నాడు. ఈ సంఘటన దక్షిణాది రాష్ట్రాలకు మరింత ప్రోత్సాహం ఇచ్చింది.
- ఇదే అదనుగా భావించిన ముసునూరి కాపయ నాయకుడు కర్ణాటక హొయసాలులు పాలకుడైన 3వ వీర భల్లాలుడి సాయంతో 1336లో వరంగల్ పై దండెత్తి మాలిక్ మక్బూల్‌ను పారదోలి ఓరుగల్లును ఆక్రమించి తిరిగి ఓరుగల్లు కోటపై స్వతంత్ర ఆంధ్ర పతాకాన్ని ఎగురవేశాడు. దీంతో ఆంధ్రదేశంలో ముస్లింల పాలన అంతమైంది.
- కాకతీయ సామ్రాజ్య శిథిలాల నుంచి కుల ప్రాతిపదికన 3 స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసుకున్నారు. అవి

1) ముసునూరి నాయకులు
2) రేచర్ల వెలమలు
3) రెడ్డిరాజులు

**ముసునూరి నాయకులు**
- ఆంధ్రదేశంలో మొదటి సారి తురుష్కుల పాలనను ప్రతిఘటించినవారు ముసునూరి నాయకులు.
- ముస్లింల కబంధ హస్తాల నుంచి ఆంధ్రదేశానికి విముక్తి కలిగించడానికి ముసునూరి నాయకులు ప్రారంభించిన ఉద్యమం విమోచనోద్యమం.
- ముసునూరి నాయకులు కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు.

**ముసునూరి నాయకుల వంశ చరిత్ర తెలుసుకోవడానికి ప్రధాన ఆధారాలు**

విలాసతామ్ర శాసనం – ప్రోలయ నాయకుడు
పోలవరం శాసనం – కాపయనాయకుడు
కలువచేరు శాసనం – అనితల్లి
పెంటపాడు శాసనం – చోడ భక్తిరాజు

**ముసునూరి ముఖ్య పాలకులు**

ముసునూరి ప్రోలయ నాయకుడు
ముసునూరి కాపయనాయకుడు

- ముసునూరి ప్రోలయ నాయకుడు (1325-1332): ముసునూరి వంశ స్థాపకుడు ఇతని రాజధాని రేఖపల్లే. ఇతడు జారీ చేసిన శాసనం విలాస తామ్ర శాసనం. విమోచనోద్యమం ప్రారంభ నాయకుడు.
- ఇతని బిరుదులు: అపక్ర విక్రమ, యశస్యం భావ్య బాహర్గలుడు
- కాకతీయుల పతనానంతరం ఆంధ్రదేశంలో చెలరేగిన అసంతృప్తిని అవకాశంగా తీసుకుని త్రిలింగదేశాన్ని మహమ్మదీయ పాలన నుంచి రక్షించడానికి గోదావరి తీరంలో భద్రాచలంలోని రేఖపల్లెను కేంద్రంగా చేసుకొని విమోచనోద్యమం నడిపాడు.

**విమోచనోద్యమంలో ప్రోలయనాయకుడికి సహకరించినవారు**

ప్రోలయ వేమారెడ్డి
రేచర్ల సింగమనాయకుడు
ముసునూరి కాపయనాయకుడు
వేంగీ భూపాలుడు
మంచికొండ గణపతి నాయకుడు

- ప్రోలయ నాయకుడి విమోచనోద్యమంలో అతని పినతండ్రి కుమారుడైన కాపయనాయకుడు కుడి భుజమై సహకరించాడు.
- విమోచనోద్యమంలో భాగంగా తురుష్కులతో యుద్ధాలు చేసి మహమ్మదీయులను పారదోలి ఉత్తర తీర ప్రాంతాన్ని, ఉత్తర తెలంగాణను కలిపి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. వైదిక ధర్మాన్ని పునరుద్ధరించాడు.

**కాపయనాయకుడు (1332-68)**
- జారీ చేసిన శాసనం పోలవరం శాసనం.
- ప్రోలయ నాయకుడి మరణం తర్వాత విమోచనోద్యమం నాయకుడయ్యాడు.
- కాపయనాయకుడి కుమారుడు వినాయక దేవుడు
- ఇతని చరిత్ర తెలుసుకోవడానికి ప్రధాన ఆధారాలు

పోలవరం శాసనం
కలువచేరు శాసనం
గణపేశ్వర శాసనం
పిల్లలమర్రి శాసనం
ఆర్యావటి శాసనం
వెలుగోటి వారి వంశావళి
పెరిస్టా రచనలు

- కాకతీయులనాటి నాయకులందరు ప్రతాపరుద్రుడిని సేవించినట్లే కాపయనాయకుడిని సేవించారని కలువచేరు శాసనం వర్ణిస్తుంది.
- 75 మంది తెలుగు నాయకులు కాపయ నాయకుడిని సేవించినట్లు రెడ్డి రాణి అనితల్లి వేయించిన కలువచేరు శాసనం పేర్కొన్నది.
- బహమనీ రాజ్య స్థాపనలో హసన్ గంగూకు కాపయనాయకుడు సాయం చేసినట్లు తెలియజేస్తున్నది.
- రేచర్ల సింగమనాయకుడు యుద్ధంలో కాపనాయకుడిని ఓడించినట్లు వెలుగోటి వారి వంశావళి తెలుపుతుంది.
- కాపయనాయకుడు తిరిగి పద్మనాయకులపై ఆధిపత్యం సాధించినట్లు తెలుపుతున్న శాసనం గణపేశ్వర శాసనం. ఈ శాసనం కాపయనాయకుడిని అనుమనగంటి పురావరాదీశ్వరుడు అని పేర్కొన్నది.

**కాపయనాయకుడి బిరుదులు**

ఆంధ్రదేశాదీశ్వర – పిల్లల మర్రి శాసనం
ఆంధ్రసురత్రాణ – ఆర్యావటి శాసనం
కాపవనీశ్వర – కలువచేరు శాసనం

- 1336లో ఓరుగల్లును ఆక్రమించి ఆంధ్రదేశాధీశ్వర, ఆంధ్రసురత్రాణ బిరుదులు ధరించి వరంగల్ రాజధానిగా చేసుకొని తెలంగాణ తీరాంధ్ర ప్రాంతాన్ని పాలించాడు.
- కోరుకొండ దుర్గాన్ని నిర్మించి దానికి రాజప్రతినిధిగా కూనయ నాయకుడిని నియమించాడు.
- ఆంధ్రదేశానికి తిరిగి రాజకీయ ఐక్యతను ప్రసాదించిన కాపయనాయకుడిని ధిక్కరించి అనేక స్వతంత్ర రాజ్యాలు ఏర్పడి ఆంధ్రదేశం మరోసారి విచ్ఛిన్నం అయింది.

రాచకొండ - రేచర్ల పద్మనాయకులు
కొండవీడు - రెడ్డి రాజులు
పిఠాపురం - కొప్పుల వెలమలు

**కాపయనాయకుని కాలంలో స్థాపించిన రాజ్యాలు**

రేచర్ల పద్మనాయకులు - సింగమనాయకుడు
కొండవీడు రెడ్డి రాజ్యం – ప్రోలయ వేమారెడ్డి
విజయనగర రాజ్యం – హరిహర, బుక్కరాయలు
బహమనీ రాజ్యం – హసన్ గంగూ

**కాపయనాయుని సమకాలీన రాజులు**

ఢిల్లీ సుల్తానులు –
మహమ్మద్ బీన్ తుగ్లక్, ఫిరోజ్ తుగ్లక్
విజయనగర రాజులు – మొదటి హరహరరాయలు, మొదటి బుక్కరాయలు
**బహమనీ సుల్తానులు :** హసన్ గంగూ, 1వ మహమ్మద్ షా
పద్మనాయకులు – సింగమ నాయుడు, అనపోతా నాయుడు
రెడ్డి రాజులు – ప్రోలయ వేమారెడ్డి, అనవోతా రెడ్డి, అనవేమా రెడ్డి

**కాపయనాయకుడు- బహమనీ, విజయనగర రాజ్యాలు:** జాఫర్‌ఖాన్ అనే విదేశీ ముస్లీం నాయకుడు అల్లావుద్దీన్.
- హసన్ గంగూ బహమన్‌షా అనే బిరుదుతో 1347లో గుల్బర్గా రాజధానిగా బహమనీ రాజ్యాన్ని స్థాపించాడు.
- హసన్‌గంగుకు బహమనీ రాజ్య స్థాపనకు కాపయ నాయకుడు సహాయం చేశాడని పెరిస్టా రచనల వల్ల తెలుస్తుంది.
- హసన్ గంగూ తన రాజ్య విస్తరణ కాంక్షతో కాపయ నాయకుడిపై అనేక మార్లు దండయాత్ర చేశాడు

**మొదటి దండయాత్ర కౌలాస్ దుర్గం ఆక్రమణ**
- 1350లో హసన్ గంగు ఓరుగల్లును ఆక్రమించడానికి తన సేనాని సికందర్‌ఖాన్‌ను పంపగా, కాపయ నాయకుడు ఓడిపోయి కౌలాస్‌దుర్గాన్ని, అనేక ధనరాసులను ఇచ్చి సంధి చేసుకున్నాడు.
- ఈ దండయాత్రలో కృష్ణానది తీరంలోని ధాన్యకటక అమరేశ్వరాలయాన్ని దోచుకున్నాడని రెడ్డి రాజుల శాసనాలు తెలుపుతున్నవి.
- ఈ దాడిలో కాపయనాయకుడు ఓడిపోయి భువనగిరి దుర్గాన్ని బహమనీ సుల్తాన్‌కు ఇచ్చి సంధి చేసుకున్నాడు.
- ఈ దండయాత్ర తర్వాత హసన్‌గంగూ మరణించగా అతని కుమారుడు మొదటి మహమ్మద్‌షా రాజ్యానికి వచ్చాడు.
- బహమనీ రాజ్యం వల్ల తమ రాజ్యాలకు ఏర్పడిన ప్రమాదాన్ని గ్రహించిన కాపయనాయకుడు విజయనగర రాజు బహమనీ రాజ్య విధ్వంసానికి కలిసి ప్రయత్నించాలని నిర్ణయించుకున్నారు.
- ఈ ఒప్పందంలో భాగంగా కాపయ, బుక్కరాయలు తమ రాజ్యాల నుంచి హసన్ గంగూ ఆక్రమించిన ప్రాంతాలను తిరిగి ఇవ్వవలెనని, లేని పక్షంలో ఢిల్లీ సుల్తానత్‌లో తాము చేరుతామని మహమ్మద్‌షా వద్దకు రాయభారం పంపారు.
- ఈ రాయభారం విఫలం కావడంతో బుక్కరాయలు సాయంతో కాపయనాయకుడి కుమారుడు వినాయక దేవుడు 1361లో బహమనీ రాజ్యంపై దండెత్తి భువనగిరి దుర్గం ఆక్రమించి, కౌలాస్ దుర్గాన్ని ఆక్రమించే ప్రయత్నంలో మహమ్మద్ షా సేనాని బహదూర్ ఖాన్ చేతిలో ఓడిపోయాడు
- తదుపరి వినాయక దేవుడు అరబ్బుల గుర్రాలను సంగ్రహించినందు వల్ల 1362లో అరబ్బు వర్తకుల ఫిర్యాదు మేరకు మొదటి మహమ్మద్‌షా దండెత్తి వినాయక దేవుడ్ని వధించాడు.

**ముసునూరి వంశ పతనం**
- 1366లో రేచర్ల అనపోతానాయకుడు కాపయ నాయకుడిపై దండెత్తాడు.
- ఈ దాడిలో భాగంగా ఓరుగల్లు సమీపంలోని భీమవరం వద్ద జరిగిన యుద్ధంలో (1367-68) కాపయ నాయకుడు వధించబడ్డాడు.
- కాపయ మరణంతో ముసునూరి వంశం అంతరించి, ఓరుగల్లు, భువనగిరి దుర్గాలు రేచర్ల నాయకుల వశమైనవి.

జీబీకే పబ్లికేషన్స్
హైదరాబాద్
9959361278

### విద్య, ఉద్యోగ సమాచారం

## సింగరేణిలో...

**కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 327
- పోస్టులు: ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ ఎగ్జిక్యూటివ్‌లో మేనేజ్‌మెంట్ ట్రెయినీ, నాన్ ఎగ్జిక్యూటివ్‌లో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రెయినీ, అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రెయినీ, అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రెయినీ, ఫిట్టర్ ట్రెయినీ, ఎలక్ట్రీషియన్ ట్రెయినీ
- అర్హతలు: పదోతరగతి, ఐటీఐ, డిప్లొమా, బీఈ/బీటెక్, బీఎస్సీ (ఇంజినీరింగ్)
- ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 29
- వెబ్‌సైట్: https://scclmines.com

## ఇంజినీర్ పోస్టులు

**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌లో కింది ప్రొఫెషనల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 97
- పోస్టులు: ఇంజినీర్
- విభాగాలు: ప్రొడక్షన్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూలై 1
- వెబ్‌సైట్: www.nationalfertilizers.com

## సెబీలో...

**ముంబైలోని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 97
- పోస్టులు: గ్రేడ్ ఏ ఆఫీసర్ (అసిస్టెంట్ మేనేజర్)
- విభాగాలు: జనరల్, లీగల్, ఐటీ, ఎలక్ట్రికల్, రీసెర్చ్, అఫీషియల్ లాంగ్వేజ్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 30
- వెబ్‌సైట్: https://www.sebi.gov.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం


- గ్రూప్స్: తెలంగాణ చరిత్ర, పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# నిబంధనోద్దిత అభ్యసన సిద్ధాంతాన్ని ఎవరు ప్రతిపాదించారు ?

డీఎస్సీ ప్రత్యేకం
సైకాలజీ

### జూన్ 03 తరువాయి

### ఎఫ్. సాంఘిక అభ్యసన సిద్ధాంతం



1. గోపి అనే విద్యార్థి అందంగా చేతిరాత రాయడాన్ని చూసిన ఉపాధ్యాయుడు మెచ్చుకున్నాడని గోపి పక్కన కూర్చున్న రవి కూడా అందంగా రాయడానికి ప్రయత్నించడాన్ని సూచించే అభ్యసన సిద్ధాంతం ఏది? (3)
   1) శాస్త్రీయ నిబంధన సిద్ధాంతం
   2) యత్నదోష అభ్యసన సిద్ధాంతం
   3) పరిశీలన అభ్యసన సిద్ధాంతం
   4) ప్రత్యక్ష అభ్యసన సిద్ధాంతం
2. పరిశీలనా అభ్యసనానికి చెందిన కింది అంశాలను జతపరచండి. (2)
   ఎ. అవధానం — 1. ఆచరణలో పెట్టడం
   బి. పునర్బలనం — 2. స్మృతిలో నిలుపుకోవడం
   సి. నిష్పాదనం — 3. దృష్టి నిలపడం
   డి. ధారణ — 4. ఆచరణకు బహుమతులు ఇవ్వడం
   1) ఎ-2, బి-3, సి-4, డి-1
   2) ఎ-3, బి-4, సి-1, డి-2
   3) ఎ-4, బి-3, సి-2, డి-1
   4) ఎ-3, బి-1, సి-4, డి-2
3. కింది వాటిలో పరిశీలన అభ్యసన ప్రక్రియలోని సోపానాల వరుసక్రమం? (3)
   1) పునర్బలనం, నిష్పాదనం, ధారణ, అవధానం
   2) నిష్పాదనం, ధారణ, అవధానం, పునర్బలనం
   3) అవధానం, ధారణ, నిష్పాదనం, పునర్బలనం
   4) అవధానం, నిష్పాదనం, పునర్బలనం, ధారణ
4. గిరి అనే విద్యార్థి, తన అక్క కుమారి పొరుగువారికి ఎల్లప్పుడూ సహాయం చేస్తూ ఉండటం వల్ల తన తల్లిదండ్రులు మెచ్చుకోవడం ద్వారా తన అక్క వలె తనను కూడా మెచ్చుకోవాలని అనుకోవడం? (1)
   1) పరోక్ష పునర్బలనం
   2) ప్రత్యక్ష పునర్బలనం
   3) స్వీయ పునర్బలనం
   4) ధనాత్మక పునర్బలనం
5. హరి అనే ఉపాధ్యాయుడు ప్రభుత్వం ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు కంటే, విద్యార్థుల మనస్సులో స్థానం పొందుతూ, స్వీయప్రమాణాలను పొందడానికి ఉద్దేశించిన పునర్బలన రకం? (2)
   1) ప్రత్యక్ష పునర్బలనం
   2) స్వీయ పునర్బలనం
   3) పరోక్ష పునర్బలనం
   4) రుణాత్మక పునర్బలనం
6. గోపి అనే విద్యార్థి తన అన్నయ్య 10వ తరగతి 10/10 సాధించినప్పుడు తండ్రి కంప్యూటర్ బహుమతిగా ఇచ్చారు. కాబట్టి నేను కూడా 10/10 సాధించి మంచి బహుమతి తీసుకుంటాను అనుకునే సందర్భంలో పునర్బలన రకం ? (1)
   1) పరోక్ష పునర్బలనం
   2) ప్రత్యక్ష పునర్బలనం
   3) స్వీయ పునర్బలనం
   4) శూన్య పునర్బలనం
7. బండూరా పరిశీలన అభ్యసనానికి సంబంధించి దశల వరుసక్రమం ఆధారంగా కింది వాక్యాలను వరుసక్రమంలో అమర్చండి. (3)
   ఎ. రవి బహుమతిని పొందడం
   బి. రవి తనకు నచ్చిన ఉపాధ్యాయుని వేష, భాషలు పరిశీలించడం
   సి. రవి తనకు నచ్చిన ఉపాధ్యాయుని వలె ప్రవర్తించడం
   డి. రవి తనకు నచ్చిన ఉపాధ్యాయుని వేష, భాషలు గుర్తుపెట్టుకోవడం
   1) ఎ, సి, బి, డి 2) సి, డి, ఎ, బి
   3) బి, డి, సి, ఎ 4) డి, సి, బి, ఎ
8. రాజేష్ నేరుగా నమూనా వ్యక్తిని టీవీలో / సినిమాలో చూసి ప్రవర్తనలను ఆలోచనా సరళి, నడవడిక, వైఖరులు, అభిరుచులు, అభిప్రాయాలు, చలన కౌశలాలు, వస్త్రధారణ, ఇంగితాలను అనుకరించి అభ్యసించడాన్ని ఏమంటారు? (4)
   1) తాదాత్మ్యీకరణం 2) అంతర్లీకరణం
   3) బోబో డాల్ స్టడీ
   4) వైకారియస్ మోడలింగ్ (ప్రతిరూప నమూనా)
9. కేశవ్ అనే విద్యార్థి తన తండ్రి చేసే పనులను పరిశీలించడం, రాణి తన తల్లి చేసే పనులను పరిశీలిస్తూ అనుకరించడం ద్వారా అభ్యసనం జరిగే విధానమే? (2)
   1) వైకారియస్ మోడలింగ్
   2) జండర్ స్టీరియోటైప్స్
   3) అంతర్లీకరణం
   4) తాదాత్మ్యీకరణం
10. క్రిష్ తన అభిమాన నటుడి నటనను పరిశీలించి, కళాశాల వార్షికోత్సవంలో అదేవిధంగా ప్రవర్తించాడు. అప్పుడు అందరూ క్రిష్‌ను మెచ్చుకున్నారు. అయితే క్రిష్‌కు లభించిన పునర్బలనం బండూరా ప్రకారం? (1)
    1) ప్రత్యక్ష పునర్బలనం
    2) స్వీయ పునర్బలనం
    3) పరోక్ష/ప్రత్యామ్నాయ పునర్బలనం
    4) చరశాల పునర్బలనం

### అభ్యసన సిద్ధాంతాలు

1. కింది వాటిలో తప్పుగా జతపరిచిన వాటిని గుర్తించండి. (1)
   ఎ. నిబంధిత ప్రతిస్పందన సిద్ధాంతం — 1. ఎలుక
   బి. ప్రచాలక నిబంధన సిద్ధాంతం — 2. చింపాంజీ
   సి. ఉద్దీపన, ప్రతిస్పందన ప్రాధాన్యతా సిద్ధాంతం — 3. కుక్క
   డి. అంతరదృష్టి అభ్యసన సిద్ధాంతం — 4. పిల్లి
   1) ఎ-3, బి-1, సి-4, డి-2
   2) ఎ-4, బి-3, సి-2, డి-1
   3) ఎ-2, బి-3, సి-4, డి-1
   4) ఎ-3, బి-4, సి-1, డి-2
2. కింది వాటిని జతపరచండి. (4)
   ఎ. కోహెలర్ — 1. Principles of gestalt psychology
   బి. కోఫ్కా — 2. Thoughts and language
   సి. వైగాట్స్కీ — 3. Social learning and personality development
   డి. బండూరా — 4. Mentality of apes
   1) ఎ-4, బి-3, సి-2, డి-1
   2) ఎ-2, బి-3, సి-4, డి-1
   3) ఎ-3, బి-4, సి-1, డి-2
   4) ఎ-4, బి-1, సి-2, డి-3
3. జతపరచండి. (3)
   ఎ. థారన్‌డైక్ — 1. Verbal behaviour
   బి. స్కిన్నర్ — 2. The Conditioned Reflexes
   సి. వాట్సన్ — 3. Animal Intelligence
   డి. పావ్‌లోవ్ — 4. Behaviourism
   1) ఎ-4, బి-3, సి-2, డి-1
   2) ఎ-3, బి-4, సి-2, డి-1
   3) ఎ-3, బి-1, సి-4, డి-2
   4) ఎ-2, బి-3, సి-4, డి-1
4. జతపరచండి. (2)
   ఎ. శాస్త్రీయ నిబంధన సిద్ధాంతం — 1. థారన్‌డైక్
   బి. నిబంధనోద్దిత అభ్యసన సిద్ధాంతం — 2. స్కిన్నర్
   సి. కార్యసాధక నిబంధన సిద్ధాంతం — 3. పావ్‌లోవ్
   డి. యత్నదోష అభ్యసన సిద్ధాంతం — 4. వాట్సన్
   1) ఎ-4, బి-3, సి-2, డి-1
   2) ఎ-3, బి-4, సి-2, డి-1
   3) ఎ-2, బి-3, సి-4, డి-1
   4) ఎ-3, బి-1, సి-2, డి-4
5. జతపరచండి. (4)
   ఎ. పావ్‌లోవ్ — 1. కెనడా
   బి. స్కిన్నర్ — 2. రష్యా
   సి. బండూరా — 3. జర్మనీ
   డి. కోఫ్కా — 4. అమెరికా
   1) ఎ-4, బి-3, సి-2, డి-1
   2) ఎ-3, బి-4, సి-1, డి-2
   3) ఎ-2, బి-1, సి-4, డి-3
   4) ఎ-2, బి-4, సి-1, డి-3
6. అభ్యసన సిద్ధాంతాలకు చెందిన ముఖ్యమైన భావనలను జతపరచండి. (2)
   ఎ. శాస్త్రీయ నిబంధన సిద్ధాంతం — 1. ఆలోచన
   బి. సాంఘిక అభ్యసన సిద్ధాంతం — 2. ప్రక్రియ
   సి. అంతర దృష్టి అభ్యసన సిద్ధాంతం — 3. ఫలితం
   డి. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం — 4. పరిశీలన
   1) ఎ-4, బి-3, సి-2, డి-1
   2) ఎ-3, బి-4, సి-1, డి-2
   3) ఎ-3, బి-4, సి-2, డి-1
   4) ఎ-4, బి-3, సి-1, డి-2
7. జతపరచండి. (3)
   ఎ. ప్రవర్తన వాదం — 1. ప్రత్యక్ష అభ్యసన సిద్ధాంతం
   బి. గెస్టాల్ట్ వాదం — 2. సాంఘిక అభ్యసన సిద్ధాంతం
   సి. నిర్మాణాత్మక వాదం — 3. యత్నదోష అభ్యసన సిద్ధాంతం
   డి. పరిశీలనా వాదం — 4. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం
   1) ఎ-4, బి-3, సి-2, డి-1
   2) ఎ-2, బి-3, సి-4, డి-1
   3) ఎ-3, బి-1, సి-4, డి-2
   4) ఎ-3, బి-4, సి-1, డి-2
8. జతపరచండి. (2)
   ఎ. ప్రవర్తన వాదం — 1. వైగాట్స్కీ
   బి. గెస్టాల్ట్ వాదం — 2. జే బీ వాట్సన్
   సి. నిర్మాణాత్మక వాదం — 3. బండూరా
   డి. పరిశీలనా వాదం — 4. కోహెలర్
   1) ఎ-4, బి-1, సి-3, డి-2
   2) ఎ-2, బి-4, సి-1, డి-3
   3) ఎ-2, బి-3, సి-4, డి-1
   4) ఎ-3, బి-4, సి-1, డి-2
9. జతపరచండి. (1)
   ఎ. నిబంధిత ప్రతిస్పందన సిద్ధాంతం — 1. ప్రత్యక్ష అభ్యసన సిద్ధాంతం
   బి. ప్రచాలక నిబంధన సిద్ధాంతం — 2. బండూరా సిద్ధాంతం
   సి. విజయపథవరణరీతి సిద్ధాంతం — 3. పావ్‌లోవ్ సిద్ధాంతం
   డి. ప్రతినిధిత్వ అభ్యసన సిద్ధాంతం — 4. థారన్‌డైక్ సిద్ధాంతం
   1) ఎ-3, బి-1, సి-4, డి-2
   2) ఎ-4, బి-3, సి-2, డి-1
   3) ఎ-2, బి-3, సి-4, డి-1
   4) ఎ-3, బి-4, సి-2, డి-1
10. కింది వాటిలో ప్రవర్తనా వాద / సంసర్గ వాద సిద్ధాంతం కానిది? (4)
    1) నిబంధిత అభ్యసన సిద్ధాంతం
    2) పరికరాత్మక నిబంధనా సిద్ధాంతం
    3) సుఖ, దుఃఖాల సిద్ధాంతం
    4) సాంస్కృతిక చారిత్రక దృక్పథ సిద్ధాంతం

### అభ్యసన బదలాయింపు

1. కావ్య అనే అమ్మాయి షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి. ఇప్పుడు ఆమె బాల్ బ్యాడ్మింటన్ నేర్చుకోదలచింది. అయితే కావ్యలో జరిగే అభ్యసన బదలాయింపు రకం ? (1)
   1) ప్రతికూల/వ్యతిరేక బదలాయింపు
   2) అనుకూల/ధనాత్మక బదలాయింపు
   3) శూన్య బదలాయింపు
   4) ద్విపార్శ్వ బదలాయింపు
2. అభ్యసన బదలాయింపు సిద్ధాంతాలకి సంబంధించి కింది వాటిని జతపరచండి. (4)
   ఎ. రెండు అంశాల మధ్య సంబంధం — 1. ఆదర్శాల సిద్ధాంతం
   బి. రెండు అంశాల మధ్య సూత్రం/నియమం — 2. సమరూప మూలకాల సిద్ధాంతం
   సి. రెండు అంశాల మధ్య సామ్యం/సారూప్యత — 3. సాధారణీకరణ సిద్ధాంతం
   డి. విలువలు, వైఖరులు, ఆదర్శాలు — 4. సమగ్రాకృతి సిద్ధాంతం
   1) ఎ-4, బి-3, సి-1, డి-2
   2) ఎ-2, బి-3, సి-4, డి-1
   3) ఎ-3, బి-4, సి-1, డి-2
   4) ఎ-4, బి-3, సి-2, డి-1
3. కింది వాటిలో ప్రతికూల బదలాయింపులో సరికాని అంశం ఏది? (4)
   1) పురోగమన అవరోధం కలుగుతుంది
   2) నేర్చుకొనే అంశంలో పొరపాటు జరుగుతుంది
   3) నేర్చుకొనే అంశంలో సంక్లిష్ట స్థితి ఏర్పడుతుంది
   4) పైవన్నీ సరైనవి

శివపల్లి
సైకాలజీ ఫ్యాకల్టీ
టీఎస్, ఏపీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్

